GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

బుధవారం , జులై 16, 2025 పేజీలు 3

## సిమ్స్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

• జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు



**టీ మీడియా,జులై15,కొత్తగూడెం : :** సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీ నందు ఏడు సీట్లు ఖాళీగా ఉన్నట్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాల కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్, వరంగల్, తెలంగాణ స్టేట్ కిందకు వస్తుందన్నారు. అర్హత కలిగిన సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లలు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే యువతీ యువకులు ఈ క్రింది అర్హతలు కలిగి ఉండాలన్నారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చే నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) నందు ఉత్తీర్ణులై ఉండాలి.. నీట్ పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా వారికి స్పాన్సర్‌షిప్ కల్పించడం జరుగుతుంది.స్పాన్సర్‌షిప్ కేవలం సింగరేణి (అధికారుల %ы% ఉద్యోగుల) పిల్లలకు మాత్రమేసింగరేణి (అధికారుల %ы% ఉద్యోగుల) పిల్లలు

మిగతా 3లో



### తుమ్మల చెరువుకు
## సీతారామ నీరు

**టి మీడియా, జులై 15,పినపాక ప్రతినిధి:** సీతారామ ప్రాజెక్టు ద్వారా విడుదలవుతున్న నీటితో ముందుగా తుమ్మలచెరువు నింపిన తర్వాతే, నీటిని ఇతర జిల్లాలకు తరలించాలని మండల అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంసీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ ను, ప్రాజెక్టు కాలువను,మారెళ్ళ పాడు రిజర్వాయర్ కు సంబం ధించిన పనులను తుమ్మల చెరువు ఆయకట్టు అఖిలపక్ష రైతు నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించకుండా ఖమ్మం జిల్లాకు తరలించుకు పోవటం సరికాదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు సమృద్ధిగా లేనందున ఈ ప్రాంత రైతులు పోసుకున్న నార్లు కూడా ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. తలాపున గోదావరి నీరు పోతున్నా ఇక్కడ పొలాలు బీళ్లుగా మారుతున్నాయని,మారెళ్ళపాడు రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగుతున్నాయని,ఇప్పట్లో సాగునీరు తుమ్మల

## విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

• సిబ్బందికి బయో మెట్రిక్ అటెండెన్స్

• జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**టీ మీడియా ,జులై 15 ,ఖమ్మం :** సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మిక శాఖ, జిల్లా ఖజానా కార్యాలయం, భోజన శాల, కలెక్టరేట్ రెవెన్యూ విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉపాధి అధికారి, టూరిజం, డిఆర్డీవో, టౌన్ ప్లానింగ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, భూ సేకరణ విభాగం, ఏడి డ్రగ్స్ కంట్రోల్, ఏడి మైన్స్, భూ సేకరణ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాలను, రికార్డు రూములను, ఓపెన్ లాంజ్, టాయిలెట్స్, క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఉద్యోగుల భోజనశాల గదిలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ తనిఖీ లో భాగంగా విద్యా శాఖ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి, సంపూర్ణ అక్షరాస్యత మండలంగా ప్రకటించేలా కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇటుక బట్టిలలో పని చేసే వారి పిల్లలకు తప్పనిసరిగా విద్య అందేలా చూడాలని అన్నారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్, డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్ తో పాటు ప్రతి శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని, వైద్య కారణాలపై సెలవుల్లో ఉన్న వారి కారణాలు సహేతుకంగా ఉన్నవి లేనివి పరిశీలించాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారకార్యాలయం లోపల ఓపెన్ లాంజ్ లలో పచ్చదనం కొరకు మంచి మొక్కలు నాటాలని, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యాలయ పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో వన మహోత్సవం క్రింద మొక్కలు నాటాలని, గ్యాప్ లన్ని భర్తీచేయాలని కలెక్టర్ అన్నారు.క్యాంటీన్ పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ లో టీ త్రాగి, కలెక్టర్ స్వయంగా డబ్బులను చెల్లించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

• జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ మీడియా,జులై15,కొత్తగూడెం :** యువత రక్తదానం ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ,మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, పాల్గొన్నారు

## మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు



**టీ మీడియా,జులై15,కొత్తగూడెం :** మావోయిస్టులకు వ్యతిరేకంగా కొత్తగూడెం పట్టణంలోని బస్టాండు, రైల్వే స్టేషన్‌లో పోస్టర్లు వెలసిన విషయం తెలిసిందే. కాగా అవి ఇప్పుడు తాజాగా గుత్తి కోయ గుడాల్లో వెలసి చర్చనీయాంశంగా మారాయి. మంగళవారం కొత్తగూడెం 2టౌన్ పరిధిలోని గుత్తి కోయ గ్రామాలైన పాలేవాగు, జగ్గారాం, గడ్డిగుప్ప, మర్రిగూడెం గ్రామ శివారుల్లో ఉదయం మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ కరపత్రాలు వెలిశాయి. సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యుడికి ఆశాకిరణం ఎన్నడైంది. మీకు ఎదురైన సవాళ్లు, తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మ సంతృప్తిని మిగిల్చిందేంది. ఆత్మ సంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పోతున్న మీ 40 ఏండ్లనాటి ఉద్యమ బాట ప్రజాదరణ

## ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడ



**టీ మీడియా, జులై 15, కొణిజర్ల:** కొణిజర్ల మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామం లో పంట పొలాలును సోమవారం డి ఏ ఓ పుల్లయ్య పర్యటించారు. ఈ సందర్భంగా డి ఏ ఓ పుల్లయ్య మాట్లాడుతూ నానో యూరియా మరియు నానో డి ఏ పి వల్ల లాభాలు గురించి రైతులకు వివరించారు . నానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే ఎరువు. ఇది మొక్కలకు చాలా తక్కువ మొత్తంలో అవసరమైన పోషకాలను అందిస్తుంది. సాంప్రదాయ యూరియా (గ్రాన్యులర్ యూరియా)తో పోలిస్తే, నానో యూరియా కు అనేక లాభాలున్నాయి:పంట దిగుబడి పెరుగుదల: నానో యూరియాను ఆకులపై పిచికారీ చేయడం వల్ల,

మిగతా 3లో

# అమరవీరుల ఆశయ సాధన కోసం పాటుపడుదాం

**టీ మీడియా,జులై15, కొణిజర్ల**

ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించి తమ జీవితం అంతా పేద ప్రజల కోసం అంకితం చేసి అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన కోసం నేటితరం నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్టలు అన్నారు. మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ బేగ్ నాగుల్ మీరా 18వ వర్ధంతి సభ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ అఫ్జల్ అధ్యక్షతన సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగింది. ముందుగా బేగ్ నాగుల్ మీరా మాజీ సర్పంచ్ దొడ్డపనేని రామయ్య విగ్రహాలకు సీనియర్ నాయకులు చింతనబోయిన నాగులు, కంకణాల చిన్న బిచ్చాలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వందలాది మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో బొంతు రాంబాబు, తాళ్లపల్లి క్రిష్టలు మాట్లాడుతూ బేగ్ నాగుల్ మీరా చనిపోయి 18 సంవత్సరాలు గడిచిన గ్రామ ప్రజల్లో గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారన్నారు. గ్రామంలో ఒకవైపు కూలి పోరాటాలు, సారా వ్యతిరేక ఉద్యమాలు చేస్తూ పెత్తందారీలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడటంలో కీలక పాత్ర పోషించేవారన్నారు. శత్రువులు ఎన్ని దాడులు చేసిన ఏమాత్రం భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేవాడన్నారు. అనంతరం సీపీఐం ఎంఎల్ న్యూడెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీం మాట్లాడుతూ బేగ్ నాగుల్ మీరా చదువుకోకపోయిన ప్రజా పోరాటాల్లో



ప్రజలను భాగస్వామ్యం చేయడంలో మంచి దిట్ట అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, వైరా టౌన్ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, డివిజన్ కమిటీ సభ్యులు దొడ్డపనేని క్రిష్ణార్జున్ రావు, శాఖ కార్యదర్శి మిద్దె రామారావు, సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి, నర్సయ్య, బేగ్ నాగుల్ మీరా, కూమారులు రోషన్ బేగ్, రషీద్ బేగ్ పాల్గొన్నారు.



## రోడ్ల వెడల్పు సరికాదు ... -నాయుడుపేట వాసులు

**టీ మీడియా,జులై15,ఖమ్మం రూరల్ :**

ప్రస్తుత ఉన్నటువంటి రహదారిని 80 ఫీట్ల వెడల్పునకు విస్తరించడం సరికాదని, తద్వారా అనేకమంది నిరుపేదలు రోడ్డున పడుతారని నాయుడుపేట కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట కాలనీలో రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు మార్కింగ్ ప్రక్రియ చేపట్టారు. విషయం తెలుసుకున్న కాలనీవాసులు మార్కింగ్ ను 80 ఫీట్ల వెడల్పునకు పెట్టి ఫైనల్ చేస్తున్న క్రమంలో సిబ్బందిని అడ్డుకున్నారు. 60 ఫీట్ల వెడల్పునకు మాత్రమే రోడ్డును విస్తరించాలని, 80 ఫీట్ల వెడల్పు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. దీంతో మార్కింగ్ ప్రక్రియను అధికారులు తాత్కాలికంగా నిలిపివేసి వెళ్లిపోయారు.

**ప్రత్యామ్నాయం చూపి విస్తరణ చేపట్టాలి**

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనాధారం గడుపుతున్నామన్నారు. ఈ పరిస్థితుల్లో తమ ఇండ్లు పూర్తిగా కూల్చివేస్తే భార్యా పిల్లలతో రోడ్డున పడాల్సి వస్తుందన్నారు. ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే రోడ్డు విస్తరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. గతంలో 60 ఫీట్ల వెడల్పు అని చెప్పి, 80 ఫీట్లకు మార్కింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ఇబ్బందులను, ఇండ్లు కోల్పోవడం ద్వారా ఎదురయ్యే సమస్యలను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రత్యామ్నాయంపై ఎలాంటి ప్రకటన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా 80 ఫీట్ల విస్తరణకు ఒప్పుకునే ప్రసక్తి లేదని నాయుడుపేట కాలనీవాసులు తేల్చిచెప్పారు.

## ఇసుక డంపులు సిజ్ చేసిన ఎస్సై , డిప్యూటీ తహసిల్దార్

**టీ మీడియా ,జులై 15 ,పాలేరు ప్రతినిధి:**



తిరుమలాయపాలెం మండలం శుద్ద వాగు తండా గ్రామ శివారులో సుమారు 30 ట్రాక్టర్ల ఇసుక .అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను తిరుమలాయపాలెం పోలీసులు, రెవెన్యూ అధికారుల సమన్వయంతో సీజ్ చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని సుద్ద వాగు తండా శివారు ముజాహిద్ పురం గ్రామపరిధిలోని పల్లె ప్రకృతి వనం, ముజాహిద్ పురం వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచడంతో సమాచారం తెలుసుకున్న తిరుమలాయపాలెం మండలం రెండవ ఎస్సై రామలింగారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ లు సమన్వయంతో సుమారు 30 ట్రాక్టర్ల రెండు ఇసుక డంపులను పరిశీలించి ఎలాంటి అనుమతి లేకపోవడంతో సీజ్ చేసి నివేదికను మండల తాసిల్దార్ కు తెలియజేసినట్లు వారు తెలిపారు.నిబంధనల మేరకే ఇసుక కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనుమతి లేకుండా ఇసుక నిలువ చేసి తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రామలింగారెడ్డి హెచ్చరించారు.



## హెల్త్ సెంటర్లను సందర్శించిన డీఎంహెచ్‌వో

**టీ మీడియా,జులై15, సింగరేణి (కారేపల్లి) :**

కారేపల్లి మండలంలోని హెల్త్ సెంటర్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిబాయి మంగళవారం సందర్శించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో తవిసిబోడులో ఏర్పాటు చేసిన మెడికల్ మొబైల్ యూనిట్‌ను సందర్శించి పనితీరును పరిశీలించారు. సీతారాంపురం సబ్ సెంటర్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో సెంటర్ లో రికార్డులను పరిశీలించారు. గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్నితనిఖీ చేశారు. సబ్ సెంటర్ పని తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నీరు కలుషితం కాకుండా, మురిగి గుంటలు ఉండకుండా పంచాయతీ రాజ్‌శాఖ అధికారులతో సమన్వయంతో పని చేయాలన్నారు. డీఎంహెచ్‌వో వెంట మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ ఉన్నారు.



## సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**టీ మీడియా,జులై15, సింగరేణి (కారేపల్లి) :**

కారేపల్లి మండలం చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో లోవోల్టేజీ సమస్యను అధికమించటానికి అదనంగా 5ఎంవీఏ కేపాసిటీ గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మన్ ను మంగళవారం ఖమ్మం ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ప్రారంభించారు. చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో నూతనంగా పోడు భూములకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన క్రమంలో వ్యవసాయ అవసరాలకు లోవోల్టేజీ సమస్య ఉత్పన్నం అయింది. దానిని అధికమించటానికి సబ్ స్టేషన్‌లో అదనంగా ట్రాన్స్‌ఫార్మర్ అవరమైంది. ఈకార్యక్రమంలో ఖమ్మం ఎంఆర్టీ, కన్‌ట్రాక్టన్ డీఈ భద్రు పవార్, రామారావు, ఏడీ రాందాస్, ఏడీఈ అంనద్‌కుమార్, ఏఈ రామకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## చికిత్సలకు ఎల్‌ఓసీ అందజేత

**టీ మీడియా,జులై15, సింగరేణి (కారేపల్లి) :**

కారేపల్లి మండలంలో పేదల్కైన నలుగురికి వైద్య ఖర్చులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఎల్‌ఓసీ పత్రాలను అందజేశారు. కమలాపురంకు చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మండెపూడి కృష్ణారావు, మండెపూడి సత్యమ్మ లకు మోకాలు ఆపరేషన్ చేయాల్సి ఉంది. దీనికి బాధితులు ఎల్‌వోసీ కోసం ఎంపీ రఘురాంరెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీ సిఫార్స్‌తో ఒక్కొకరికి రూ.1.50 లక్షలు చొప్పున రూ.6 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైనాయి. దానికి సంబంధించిన పత్రాలను ఎంపీ అందజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు.



## చలో హైదరాబాద్ బీసీ మహాధర్నా

**టీ మీడియా, జులై 15, పాలేరు ప్రతినిధి:** తిరుమలాయపాలెం స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్లను చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలి అనే డిమాండ్‌తో, బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిసిలు ఉద్యమంలో పాల్గొంటున్నారుఈ నేపథ్యంలో పాలేరు నియోజకవర్గం నుండి హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికిబయలుదేరారు.బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజుమైనార్టీ టీ పాలెం అధ్యక్షులు షేక్ చందు కాకరవాయి గ్రామ శాఖ అధ్యక్షులు వీరబోయిన శ్రీనివాస్ జూపేట గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లి కొండ రమేష్ హస్నాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త వెంకన్న సుబ్లేడు గ్రామ శాఖ కార్యదర్శి బండారు ఉపేందర్ వేల్పుల సైదులు మాజీ సర్పంచ్ ఏదుల చెరువు నేరడ సత్యం ఎర్రగడ్డ గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వీరభద్రంపిండిప్రోలు గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్ కేశపురం గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వీరన్న హైదర్ సాయిపేట గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ పాషాబిఆర్‌ఎస్ నాయకులు: ఎస్. పవన్, తనై ప్రకాష్, ఈ. రమేష్, మధ్యాహ్నపు అనిల్, ఐ. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

**టీ మీడియా ,జులై 15, పాలేరు ప్రతినిధి**

:తిరుమలయపాలెం మండలం, పిండిప్రోలు గ్రామంలోని స్థానిక లిజి జె సి కళాశాల నందు భారత విద్యార్థి ఫెడరేషన్ నూతన కమిటీ ఏర్పాటు ఎస్ఎఫ్ఐ తిరుమల పాలెం మండల కార్యదర్శి గాదె వరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ,విద్య రంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే సరైన మార్గమని అన్నారు ..ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు హరీష్ ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి పాల్గొన్నారు ఎస్ఎఫ్ఐ జి జే సి పిండిప్రోలు నూతన కమిటీ: కార్యదర్శి :చరణ్, ఉప కార్యదర్శి: రామ్ చరణ్ అధ్యక్షుడు: మౌలానా ఆజాద్, ఉపాధ్యక్షుడు: లోకేష్ గర్ల్స్ కన్వీనర్: చరణ్య గర్ల్స్ కో కన్వీనర్: భార్గవికమిటీ సభ్యులు, సారిక, లావణ్య ,అక్షిత ,లిఖిత, శైలజ, వినీత, అఖిల్ ,లక్ష్మణ్, గణేష్ సందీప్, బన్నీ ,రాజు ,రవి చరణ్, చింటూ, కాజా మొహమ్ముద్దిన్, వెంకటేష్, జస్వంత్, ధర్మ తేజ, మరియు తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు

**టి మీడియా, జూలై 15,పినపాక ప్రతినిధి:** ఇందిరా మహిళా శక్తి సంబరాలను పురస్కరించుకొని మంగళవారం అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలునిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు, స్వయం సహాయక మహిళా సభ్యుల సహాయంతో మండలంలోని 18-35 సంవత్సరాల మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి,రిపోర్టుల ఆధారంగా రక్తహీనతను నివారించడానికి మందులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ బి శివ కుమార్, కేంద్రం వైద్య సిబ్బంది, స్వయం సహాయక మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## సహకార సంఘానికి అరుదైన గౌరవం

**టి మీడియా, జూలై 15, పినపాక ప్రతినిధి:** బూర్గంపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రాష్ట్రస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది.కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు రుణాలకు రెండు కోట్ల రూపాయల వరకు క్రెడిట్ గ్యారెంటీ సౌకర్యం, రైతు ఉత్పత్తిదారు సంస్థల ఆర్థిక స్థావరాన్ని బలోపేతం చేయడానికి, ఆర్థిక అభివృద్ధికి, క్రెడిట్ యోగ్యతను పెంచడానికి, రైతు ఉత్పత్తిదారు సంస్థ పథకంలో రైతుల వద్ద నుండి షేర్ ధనం వసూలు చేసినట్లయితే, దానికి అదనంగా ఈక్విటీ గ్రాంట్ అందిస్తుంది. ఈ పథకానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 21 సహకార సంఘాలలో, 11 సహకార కేంద్ర సంఘాలు ఎంపిక కాగా, వాటిలో లాభాల్లో ఉన్న బూర్గంపాడు సహకార సంఘానికి మంగళవారంహైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర సహకార, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా సంఘం కార్యాలయం స్టేషనరీ, ఫర్నిచర్ నిమిత్తం 3,16,000 రూపాయల చెక్కును సంఘం అధ్యక్షుడు బిక్క సాని శ్రీనివాసరావు, సీఈవో బత్తిన వెంకటప్రసాద్ కు అందజేశారు.



## ఎల్‌వోసీలు అందజేసినఎంపీ రఘురాం రెడ్డి

**టీ మీడియా,జులై 15,ఖమ్మం:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో నలుగురికి మోకాలి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. కారేపల్లి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మొండేపూడి కృష్ణారావు, మండేపూడి సత్యమ్మ లు మోకాలి శస్త్ర చికిత్స అవసరమై..ఆర్థిక తోడ్పాటు కోసం ఇటీవల ఎంపీ ని కలిసి విన్నవించగా.. వెంటనే స్పందించి మంజూరు చేయించిన ఎల్ వోసీ పత్రాలను మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధితులకు అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లో మోకాలి ఆపరేషన్ కోసం ఒక్కొక్కరికీ రూ. 1.50 లక్షల చొప్పున కేటాయించారని, శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారంతా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# త్రీ టౌన్‌లో రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చాలి

- సీపీఐ(ఎం) త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు

**ఖమ్మం :** ఖమ్మం త్రీ టౌన్‌లో రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చాలని సీపీఐ(ఎం) ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో గుంతల పడిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిన్నెరసాని రోడ్డులో డౌన్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఈ మధ్యన అండర్ డ్రయినేజీ కోసం రోడ్డును తవ్వినారని, డ్రయినేజీ పూర్తి అయిన తర్వాత రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలను పూడ్చకుండా కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడని అన్నారు. అలాగే ఖమ్మం త్రీ టౌన్ లో చాలా చోట్ల రోడ్లు తవ్వుకుంటూ వెళుతున్నారని, కానీ మళ్ళీ యథావిధిగా పూడ్చకుండా వెళుతున్నారని ఆరోపించారు. దీని వల్ల వాహనదారులు అటు నుంచి వెళ్లాలంటేనే భయపడుతున్నారని అన్నారు. అసలే వర్షాలు వచ్చి రోడ్లన్నీ ఖరాబ్ అవుతుంటే పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు వీరబాబు, బండారు యాకయ్య, షేక్ హిమామ్, శీలం వీరబాబు, పోతురాజు జార్జి, సారంగి పాపారావు, చీకటిమల్ల శ్రీనివాసరావు, కొట్టే అలివేలు, బండారు సునీత, సోమనబోయిన వెంకటేశ్వర్లు, హెచ్ పేరయ్య,



హెచ్.బుజ్జి, గనపనేని పున్నయ్య, పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిమ్స్'లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

(మగ/ఆడ)అర్హులు ఉద్యోగస్తుల సౌకర్యార్థం ఈ మెడికల్ సీట్ కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వారి సంబంధిత మైన్స్/ డిపార్ట్‌మెంట్‌లలో సంప్రదించి తేదీ 25.07.2025 లోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

## సిగాచి కార్మికులకు న్యాయం చేయాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ
- జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్‌రావు
- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**టి మీడియా, జూలై 15, పినపాక ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లాలో సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన దారుణమైన దుర్ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు, ఒక్కొక్కరికీ కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, ఈ దుర్ఘటనకు కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి కే.సత్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రావు మాట్లాడుతూ సిగాచి ఫార్మా కంపెనీలో జరిగిన అతి పెద్ద ఫైర్ ఆక్సిడెంట్ వల్ల మరణించిన కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. బాధ్యత రాహిత్యంగా ఉన్న యజమానులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు తులసీరామ్, రామ్, కోటి, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె మోచుల రమేష్, రాజ్య లక్ష్మి, చుక్కమ్మ, వాణి, కృష్ణమూర్తి నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాయపట్నం ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**టీ మీడియా,జులై 15, మధిర** మధిర మండలం రాయపట్నం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఏఎంసీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలలో మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, హౌసింగ్ ఏఈ అక్తార్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, రాయపట్న మాజీ సర్పంచ్ బొమ్మకంటి హరిబాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు, మండల కాంగ్రెస్ నాయకులు నిడామనూరి వంశీ, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చయ్య, మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, దేశినేనిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల ఝాన్సీ కిరణ్, అదూరి శ్రీను, గబిట్రా ఉద్దండు, కాంగ్రెస్ అభిమానులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్లూరుకు చేరిన గోదావరి జలాలు

**టీ మీడియా,జులై 15, కల్లూరు** ఎండుతున్న పంటలు కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జిలాలు విడుదల చేయగా మంగళవారం కల్లూరు చేరాయి. జిల్లా మంత్రుల ఆదేశం మేరకు ఏన్కూరు మండలం వద్ద లింక్ కెనాల్ ద్వారా సీతారాం ప్రాజెక్ట్ కాలువ నుండి సోమవారం సాగర్ కాలవలోకి నీటిని విడుదల చేశారు. గోదావరి జలాలు మంగళవారం ఉదయం కల్లూరు చేరగా కప్పల బంధం రెగ్యులేటర్ నుండి మధిర బ్రాంచ్‌కి 350 క్యూసెక్కు నీటిని విడుదల చేశారు. కాలువకు పూర్తిస్థాయిలో ఇంకా నీరు చేరలేదని వచ్చిన సాగునీటి మధిర బ్రాంచ్‌కి, కప్పల బంధం నుండి దిగువుకు సాగునీరు విడుదల చేసినట్లు జల వనరుల శాఖ సర్కిల్ ఎస్సీ ఇ.వాసంతి నవతెలంగాణకి తెలిపారు. ఏన్కూర్ నుండి బ్యాక్ వాటర్ ద్వారా వైరా చెరువుకి ట్రైల్ రన్ వేసేందుకు మంగళవారం సాయంత్రం ఏన్కూరు రెగ్యులేటర్ వద్ద తగ్గించారని ఎస్‌ఈ తెలిపారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

లేక మోడుబారిన బీడు భూమిలాగా అయ్యింది.మావోయిస్టు అగ్ర నాయకుల్లారా, ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి, కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కండి. అడవిని వీడి ప్రజల్లోకి రండి %-% ప్రజాస్వామ్య గొంతుక కండి. ఆయుధాలు మనకొద్దు %-% ప్రజామోద మార్గమే మనకు ముద్దు. ఆయుధాలు వీడండి- జనజీవన స్రవంతిలోకి రండి. మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించండి. ఈ విధంగా కరపత్రంలో ముద్రించి ఉన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు కరపత్రాలపై ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండే బస్టాండు, రైల్వేస్టేషన్‌లో అంటించారంటే ఎవరో పోలీసు సానుభూతిపరులే ఈ పని చేసి ఉంటారని, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో తీసుకుని వచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేసి ఉంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ప్రత్యామ్నాయంగా

## నానో యూరియా వాడ

మొక్కలు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తాయి. దీనివల్ల పంట దిగుబడి 8% వరకు పెరుగుతుందని అంచనా.ఎరువుల వినియోగ సామర్థ్యం: సాంప్రదాయ యూరియా లో దాదాపు 30-50% నత్రజని నేలలోంచి ఆవిరైపోతుంది లేదా లీచ్ అవుతుంది. నానో యూరియా లో ఈ నష్టం చాలా తక్కువగా ఉంటుంది, ఎందుకంటే ఇది నేరుగా మొక్కల ఆకుల ద్వారా శోషించబడుతుంది. దీంతో, తక్కువ యూరియాతోనే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు. తక్కువ మొత్తంలో యూరియా వాడటం వల్ల భూగర్భ జలాల్లోకి నత్రజని చేరడం తగ్గుతుంది. ఇది పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుంది. నానో యూరియా తక్కువ పరిమాణంలో అవసరం కాబట్టి, రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయి. అలాగే, తక్కువ ఎరువును వాడటం వల్ల రైతులకు డబ్బు ఆదా అవుతుంది అని. నానో యూరియా వాడకం వల్ల పంటల నాణ్యత కూడా మెరుగుపడుతుంది అని అన్నారు.సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయ మార్గాలుసాంప్రదాయ యూరియా వాడకాన్ని తగ్గించడానికి లేదా పూర్తిగా నివారించడానికి అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఇవి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మరియు పర్యావరణాన్ని కాపడుతుంది

నానో యూరియా మరియు ఇతర ప్రత్యామ్నాయాలు రైతులకు మరింత సమర్థవంతమైన, ఆర్థికంగా లాభదాయకమైన మరియు పర్యావరణహితమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించడానికి సహాయపడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి దొడ్డి బాలాజీ, ఏ ఈ ఓ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

### తుమ్మల చెరువుకు

చెరువు కు అందించే అవకాశం లేదన్నారు. 1000 ఎకరాలలో విస్తరించి ఉన్న కాకతీయుల కాలం నాటి ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువు కు తాత్కాలికంగా పంపు ను ఏర్పాటు చేసి చెరువును నింపాలన్నారు.వర్షాలు లేకపోవటంతో ఆయకట్టు రైతులు సాగు ప్రశ్నార్థకమయ్యిందని, తక్షణమే సీతారామ నీళ్లతో చెరువును నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులతో అఖిలపక్ష రైతు సంఘ నాయకుల ఆధ్వర్యంలో రైతులంతా ఏకమై సీతారామా పంపు హౌస్ ను ముట్టడిస్తామని,ఇక్కడ చెరువును నింపేదాక చుక్క నీరు కూడా తరలించకుండా అడ్డు కుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుమ్మల చెరువు ఆయకట్టు అఖిలపక్ష రైతులు,మొండికుంట మాజీ సర్పంచ్ మద్రి మల్లారెడ్డి, ముస్కుశ్రీనివాసరెడ్డి,కమటంవెంకటేశ్వరరావు,సురకంటి ప్రభాకర్ రెడ్డి,మేడవరపు సుధీర్,కొల్లు లింగారెడ్డి,ఆసా శ్రీనివాస రావు,తాటిపాముల ఆయిలయ్య తదితరులు పాల్గొన్నారు.